క్లుప్తంగా

మౌలిక వసతులు కల్పించాలి

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : జగనన్న కాలనీల్లో మౌళిక వసతులు కల్పించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి చంద్ర పేర్కొన్నారు. బుధవారం నగర శివార్లలో మామిళ్లపల్లె జగనన్న లే అవుట్ కాలనీని సీపీఐ నాయకులు సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగనన్న ఇళ్ల నిర్మాణాలకు పెరిగిన ధరలకు అనుగుణంగా రూ. 5 లక్షలు ఇవ్వాలన్నారు. ఈ ప్రాంతంలో మంచి నీటి సమస్యను తీర్చి, రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి బాగు చేయాలన్నారు. విద్యుత్ లైన్లు అస్తవ్యస్తంగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వాపోయారు. ఈ సమస్యలపై ఫిబ్రవరి 6న కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. సీపీఐ నాయకులు వెంకటశివ, కేసీ బాదుల్లా, మద్దిలేటి, మల్లికార్జున, నారాయణ, భాగ్యలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

హ్యూమన్‌రైట్స్ కౌన్సిల్ నగర అధ్యక్షుడిగా ఖాదర్‌బాషా


నగర అధ్యక్షుడిగా నియామక పత్రం అందుకుంటున్న ఖాదర్‌బాషా

కడప కార్పొరేషన్ : సోషల్ జస్టిస్ ఇంటర్నేషనల్ సివిల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ నగర అధ్యక్షుడిగా జేకే యూత్ అధ్యక్షుడు ఖాదర్‌బాషా నియమితులయ్యారు. బుధవారం స్థానిక కౌన్సిల్ కార్యాలయంలో ఆ సంస్థ చైర్మన్ మొహమ్మద్ షా, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎస్. బాదుల్లా నియామక పత్రం అందజేశారు. మానవ హక్కుల పరిరక్షణకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర చైర్మెన్ అరీఫుల్లా, లీగల్ అడ్వయిజర్ ఖలీల్, రఫీ, పెద్దన్న పాల్గొన్నారు.

20న రౌండ్ టేబుల్ సమావేశం


కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : మద్దతు ధరలు- చట్టబద్ధత కేంద్ర ప్రభుత్వ వైఖరి అనే అంశంపై ఈ నెల 20న రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు ఏపీ రైతు సంఘం జిల్లా కార్యదర్శి దస్తగిరి రెడ్డి పేర్కొన్నారు. బుధవారం నగరంలోని సీపీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో రైతాంగ సమస్యలపై చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందిస్తామన్నారు. అఖిల పక్ష రైతు, ప్రసా సంఘాల నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

'ఉమ' క్యాలెండర్ ఆవిష్కరణ


ఉమా క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న డాక్టర్ జమాల్‌బాషా, రాష్ట్ర అధ్యక్షుడు షంషుద్దీన్

కడప కార్పొరేషన్ : యునైటెడ్ మైనార్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్(ఉమ) ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను అల్లూరి సీతా రామరాజు జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. జమాల్‌బాషా ఆవిష్కరించారు. బుధవారం స్థానిక సంఘం ఫంక్షన్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ఉమ రాష్ట్ర అధ్యక్షుడు నాయబ్ షంషుద్దీన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉమా జిల్లా అధ్యక్షులు బాషా ఖాద్రి, ప్రధాన కార్యదర్శి మహబూబ్‌ఖాన్, రాష్ట్ర కార్యదర్శి అరీఫుల్లా, ఇంతియాజ్, చాన్‌బాషా, అబ్బాస్ అలీ, గఫూర్, తాజుద్దీన్ పాల్గొన్నారు.

చీరల పంపిణీ


చీరలు పంపిణీ చేస్తున్న శ్రీ వెంకటేశ్వర ఛారిటబుల్ ట్రస్టు ప్రతినిధులు

కడప కల్చరల్ : బాసట స్వచ్ఛంద సేవా సంస్థ దత్తత గ్రామమైన ఎంఎస్ కొట్టాలలో బుధవారం మహిళలకు చీరలు పంపిణీ చేశారు. స్థానిక శ్రీ వెంకటేశ్వర ఛారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో డాక్టర్ ఎంసీ వెంకటసుబ్బయ్య వంద మందికి పైగా మహిళలు, యువతులకు చీరలు అందజేశారు. బాసట సంస్థ అధ్యక్షులు మేరువ బాలాజీరావు, సుబ్బరాయుడు పాల్గొన్నారు.

22న 'బౌద్ధం ఆవశ్యకత'పై చర్చ

కడప కల్చరల్ : కడపకు చెందిన బుద్దిస్ట్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 10 గంటలకు బ్రౌన్ గ్రంథాలయంలో బౌద్ధం-ఆవశ్యకత అంశంపై చర్చ కార్యక్రమం నిర్వహించనున్నారు. న్యాయవాది సంపత్‌కుమార్ చర్చను ప్రారంభిస్తారని, భాస్కర్ పిళ్లా కుమారస్వామి, ప్రొద్దుటూరుకు చెందిన రామకృష్ణారెడ్డి ఉపన్యసిస్తారని, బండి ప్రసాద్ సభను పర్యవేక్షిస్తారని తెలిపారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి

కమలాపురం : ప్రస్తుత తరుణంలో సైబర్ నేరాలు పెరిగి పోతున్నాయని, ప్రతి ఒక్కరూ సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని పోలీస్ కళాజాత సభ్యులు తెలిపారు. జిల్లా ఎస్పీ అన్బురాజన్ ఆదేశాల మేరకు, సీఐ సత్యబాబు ఆధ్వర్యంలో ఎస్ఐ చిన్నపెద్దయ్య పర్యవేక్షణలో బుధవారం రాత్రి మండలంలోని పెద్దచెప్పలిలో సైబర్ నేరాలు, ఫ్యాక్షన్ పై కళాజాత సభ్యులు నాటిక రూపంలో ప్రజలు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కల్పించారు.

జగనన్నను దీవించండి

'గడప గడపకు మన ప్రభుత్వం'లో డిప్యూటీ సీఎం అంజద్‌బాషా


'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో ప్రజలతో మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం అంజద్‌బాషా

కడప కార్పొరేషన్ : ప్రజల సంక్షేమం కోసం అనునిత్యం పరితపిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా కోరారు. బుధవారం సాయంత్రం 'గడప గడపకు మన ప్రభుత్వం' కార్యక్రమంలో భాగంగా 43వ డివిజన్ పరిధిలోని రవీంద్రనగర్, నబీకోట తదితర ప్రాంతాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాల వల్ల ప్రజలకు కలుగుతున్న లబ్ధిని తెలుసుకున్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందించాలని వార్డు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. ఈ సందర్భంగా ఖదీర్ అహ్మద్ అనే వ్యక్తి మాట్లాడుతూ తమకు జగనన్న విద్యాదీవెన పథకం కింద నగదు జమ కాలేదని తెలుపగా, స్పందించిన డిప్యూటీ సీఎం దీనిపై విచారణ చేయాలని వార్డు సచివాలయ సిబ్బందికి సూచించారు. తన ఆధార్ కార్డుతో వేరొకరు హౌసింగ్ తీసుకున్నారని, దీనివల్ల తాను ఇంటి స్థలానికి అర్హత కోల్పోయానని దిల్షాద్ బేగం అనే మహిళ తెలిపింది. దీనిపై స్పందించిన డిప్యూటీ సీఎం పేర్లు సరి చూసి ఆమెకు ఇంటి స్థలం మంజూరు చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ పేదలకు సాయం చేస్తున్న ఈ ప్రభుత్వమే కలకాలం ఉండాలని వారు ఆకాంక్షించారు. వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్, 43వ డివిజన్ ఇన్‌చార్జి రెడ్డిప్రసాద్, వైఎస్సార్‌సీపీ నాయకులు సీహెచ్ వినోద్‌కుమార్, బంగారు నాగయ్య, సుబ్బారెడ్డి, కరీం జిలానీ, పస్తం అంజి, టీపీ వెంకట సుబ్బమ్మ, బండి మరియలు, నారాయణమ్మ, చైతన్య, సునీత తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేద్దాం


మాట్లాడుతున్న మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ విజయ్ భాస్కర్

కడప వైఎస్‌ఆర్ సర్కిల్/ చింతకొమ్మదిన్నె : రోడ్డు ప్రమాదాల నివారణకు విద్యార్థులు కృషి చేయాలని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ విజయ్ భాస్కర్ పేర్కొన్నారు. బుధవారం నగర శివార్లలోని జిల్లా ఉప రవాణా శాఖ కమిషనర్ కార్యాలయ సమీపంలోని అన్నమాచార్య ఇంజనీరింగ్ కళాశాలలో 34వ జాతీయ రహదారి భద్రతా వారోత్సవాల సందర్భంగా విద్యార్థులకు రహదారి భద్రతాపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువగా మృత్యువాత, గాయపడుతున్న వారు విద్యార్థులు, యువతేనన్నారు. వాహనాన్ని అతి వేగంగా నడిపి రోడ్డు ప్రమాదాలకు గురై తల్లిదండ్రులకు కడుపుకోత విధించరాదన్నారు. సెల్ ఫోన్ మాట్లాడుతూ, మద్యం సేవించి వాహనాన్ని నడుపరాదన్నారు. ప్రతి విద్యార్థి తప్పకుండా రహదారి భద్రతా నియమాలు పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రవాణా శాఖ అడ్మిస్ట్రేటివ్ ఆఫీసర్ ఇ. వై ప్రకాశ్, కళాశాల అధ్యాపకులు, డాక్టర్లు, ట్రాఫిక్ పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పోస్టర్ల ఆవిష్కరణ


పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా నిరసనలు చేపట్టనున్నట్లు సీపీఐ జిల్లా కార్యదర్శి జి. చంద్ర పేర్కొన్నారు. బుధవారం నగరంలోని సీపీఐ కార్యాలయంలో విశాఖ ఉక్కు పరిశ్రమ కాపాడుకునేందుకు చేపడుతున్న ఉద్యమ కార్యాచరణ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు- ఆంధ్రుల హక్కు అనే నినాదంతో సాధించుకున్న విశాఖ పరిశ్రమకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మద్దతు లేకపోయినా సొంత గనులు కేటాయించకపోయినా నిర్విఘ్నంగా నడుస్తోందన్నారు. విశాఖ ఉక్కు పరిశ్రమ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఈ నెల 27న విశాఖ పట్నంలో లక్షమందితో కార్మిక మహాగర్జన నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా బిజెపి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నెల 23, 24 తేదీల్లో అన్ని రెవిన్యూ డివిజనల్ కేంద్రాలల్లో సామూహిక దీక్షలు, 25న కలెక్టరేట్ ఎదుట అన్ని రాజకీయ, ప్రజా సంఘాలను కలుపుకొని నిరసన చేపడుతున్నట్లు తెలిపారు. సీపీఐ, ఏఐటియూసీ నాయకులు నాగ సుబ్బారెడ్డి, వెంకట శివ, కెసీ బాదుల్లా, మద్దిలేటి, భాగ్యలక్ష్మీ, మునెయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపిత బ్రహ్మబాబా స్మృతి దినం

కడప కల్చరల్ : బ్రహ్మకుమారీ ఈశ్వరీయా విశ్వవిద్యాలయం వ్యవస్థాపకులు, ప్రజాపిత బ్రహ్మబాబా 54వ స్మృతి దినాన్ని బుధవారం స్థానిక ఓం శాంతినగర్‌లోని బ్రహ్మకుమారీల సేవా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సంస్థ ఆంధ్ర, కర్ణాటక అడిషనల్ సబ్ జోనల్ ఇన్‌ఛార్జి, జిల్లా కో-ఆర్డినేటర్ గీతా బెహన్ మాట్లాడుతూ బ్రహ్మబాబా స్మృతిదినాన్ని ప్రపంచ శాంతిదినంగా నిర్వహిస్తున్నామని, ఆయన త్యాగం, నిరాడంబరత, నిస్వార్థ సేవ, ఆధ్యాత్మిక సేవలు మానవాళికి స్ఫూర్తిదాయకమన్నారు. ముఖ్య అతిథిగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ సుధారాణి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈ సందర్భంగా శాంతి స్తంభాన్ని ఏర్పాటుచేసి విద్యుత్ దీపాలు, పూలతో అలంకరించి అతిథులతో జ్యోతి ప్రజ్వలింపజేశారు. అతిథులు నిర్వాహకులతోకలిసి కొద్దిసేపుధ్యానం చేశారు.


జ్యోతి వెలిగిస్తున్న బ్రహ్మకుమారీ ఈశ్వరీయ విశ్వవిద్యాలయం ప్రతినిధులు

శంకరాపురంలో


బ్రహ్మకుమారి ఈశ్వరీయా విశ్వవిద్యాలయం కడప శాఖ శంకరాపురంలోని ఓం శాంతి కేంద్రలో బుధవారం బ్రహ్మకుమారీలు సంస్థ వ్యవస్థాపకులు బ్రహ్మబాబా 53వ వర్ధంతిని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్టెప్ సీఈఓ సి.సాయిగ్రేస్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో శంకరాపురం కేంద్రం ఓం శాంతి సభ్యులు పాల్గొన్నారు.

ఈకేవైసీపై పెన్షనర్లు ఆందోళన చెందొద్దు

కడప సెవెన్‌రోడ్స్ : ఈకేవైసీపై ప్రభుత్వ పెన్షనర్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని జిల్లా ఉప ఖజానా అధికారి జి.రవికుమార్ అన్నారు. బుధవారం నగరంలోని ప్రభుత్వ పెన్షనర్స్ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ఖజానా సంచాలకుల నుంచి తమకు ఎలాంటి ఉత్తర్వులు ఇతవరకు అందలేదని ఆయన వెల్లడించారు. ప్రభుత్వం నుంచి ఉత్తర్వులు అందిన వెంటనే జిల్లాలోని పెన్షనర్లందరికీ వివరాలు తెలియజేస్తామన్నారు. ఉత్తర్వులు అందిన తర్వాత పెన్షనర్లు వ్యక్తిగతంగా ఈకేవైసీ చేసుకోవచ్చన్నారు. లేదంటే సబ్ ట్రెజరీ కార్యాలయం వద్దకు వచ్చి ఈకేవైసీ ప్రాసెస్ చేయించుకోవచ్చని సూచించారు. ఈ సందర్భంగా ఆయన మరో ఉప ఖజానాధికారి అనిల్‌కుమార్‌తో కలిసి పెన్షనర్స్ అసోసియేషన్ డైరీ కమ్ గైడ్‌ను ఆవిష్కరించారు. పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు కె.చెన్నారెడ్డి, ఎస్.రామ్మూర్తినాయుడు, కోశాధికారి ఎన్.నగేష్, ప్రతినిధులు నాగమునిరెడ్డి, బాల యల్లారెడ్డి, బాలసుబ్రమణ్యం తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ ఆరోగ్యశ్రీ అపర సంజీవని

ఉప ముఖ్యమంత్రి ఎస్‌బీ అంజద్‌బాషా


హోలిస్టిక్ హాస్పిటల్‌లో వైఎస్సార్ ఆరోగ్యశ్రీ హెల్ప్ డెస్క్‌ను ప్రారంభిస్తున్న డిప్యూటీ సీఎం

కడప కార్పొరేషన్ : డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం పేదల పాలిట అపర సంజీవని అని ఉప ముఖ్యమంత్రి ఎస్‌బి అంజద్‌బాషా అన్నారు. బుధవారం హోలిస్టిక్ ఆసుపత్రిలో నూతనంగా ఏర్పాటు చేసిన ఆరోగ్యశ్రీ హెల్ప్ డెస్క్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దివంగత వైఎస్సార్ ప్రారంభించిన ఈ పథకానికి ఆయన తనయుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అనేక మెరుగులు దిద్దారన్నారు. గతంలో 2500 వ్యాధులకు ఆరోగ్యశ్రీలో చికిత్స అందిస్తుండగా, ప్రస్తుతం 3500 వ్యాధులను చేర్చారన్నారు. 104, 108 నంబర్లకు ఫోన్ చేసి వైద్య సహాయం పొందవచ్చని, ఎక్కడా అవినీతికి ఆస్కారం లేకుండా 14400 టోల్‌ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో డీఎం అండ్‌హెచ్‌ఓ కె. నాగరాజు, హోలిస్టిక్ ఆసుపత్రి వైద్యులు శ్రావణ్‌కుమార్, మోహన్‌రావు, క్రాంతి కుమార్, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్‌ఖాన్, సుబ్బారెడ్డి, తోటక్రిష్ణ పాల్గొన్నారు.

ఉగ్రవాదాన్ని అరికట్టే చర్యలు చేపట్టాలి

కడప కల్చరల్ : దేశంలో ఉగ్రవాదాన్ని అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని భజరంగ్‌దళ్ కార్యకర్తలు, నాయకులు కోరారు. బుధవారం వారు కలెక్టరేట్ అధికారులకు ఈ మేరకు వినతిపత్రమిచ్చారు. హిందూ సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు ముఖ్యంగా భజరంగ్‌దళ్ కార్యకర్తలపై జరుగుతున్న మారణకాండను అరికట్టేలా ప్రత్యేక చట్టాన్ని రూపొందించేలా కేంద్రానికి తగు సూచనలు చేయాలని వారు వినతిపత్రంలో కోరారు. సంస్థ రాష్ట్ర ధర్మాచార్య సంపర్క ప్రముఖ బెస్తవేముల రామమహేష్, విభాగ కార్యదర్శి మల్లికార్జునరావు, భజరంగ్‌దళ్ స్థానిక ప్రముఖులు చరణ్, రమేష్, మార్కెండేయ, నాగార్జున, వెంకటసుబ్బయ్య, సురేంద్ర, కమలహాసన్, వెంకటరెడ్డి, గంగిరెడ్డి పాల్గొన్నారు.

పండ్లు పంపిణీ

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు జన్మదిన వేడుకల సందర్భంగా స్థానిక పద్మావతి వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశామని డీసీసీ అధ్యక్షుడు నీలి శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పీసీసీ అధ్యక్షుడు గిడుగు రుద్రరాజు సారధ్యంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం అవుతోందన్నారు. కాంగ్రెస్ నాయకులు మల్లెం విజయ్ భాస్కర్, తిరుమలేష్, ప్రసాద్ గౌడ్, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ భవన్ ఎదుట ధర్నా

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : ఈ ఏడాది ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన లోటును రూ.13 వేల కోట్లు రాష్ట్ర ప్రభుత్వం భరించాలని కోరుతూ గురువారం విద్యుత్ భవన్ ఎదుట సీపీఎం ఆధ్వర్యంలో ధర్నా చేపట్టనున్నట్లు సీపీఎం నగర కార్యదర్శి రామ్మోహన్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని సీపీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడారు. విద్యుత్ నియంత్రణ మండలి ఈ నెల 19 నుంచి 21 వరకు విశాఖ పట్నం, విజయవాడ, తిరుపతి నగరాల్లో బహిరంగ విచారణ చేపడుతున్నట్లు తెలిపారు. స్మార్ట్ ప్రీపెయిడ్ మీటర్ల ఏర్పాటును ఆపాలన్నారు. ఎస్సీ, ఎస్టీలకు విద్యుత్ రాయితీ కొనసాగించేలా చూడాలన్నారు. ఈ సమస్యలపై చేపడుతున్న ధర్నాను ప్రజలు జయప్రదం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు చంద్రా రెడ్డి, ఓబులేసు, ఫరూక్ తదితరులు పాల్గొన్నారు.

కానిస్టేబుల్ నమూనా పరీక్ష

ప్రొద్దుటూరు కల్చరల్ : పట్టణంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో బుధవారం నమూనా కానిస్టేబుల్ పరీక్షను నిర్వహించారు. ఈ సందర్భంగా జేవీవీ రాష్ట్ర కార్యదర్శి తవ్వా సురేష్‌రెడ్డి, ఆరోగ్య విభాగం చక్రధర్ కానిస్టేబుల్ పరీక్ష ప్రశ్నపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు డేవిడ్ రాజు మాట్లాడుతూ ప్రముఖ విద్యావేత్త, ఎమ్మెల్సీ కేఎస్ లక్ష్మణరావుచేత ఈ పరీక్ష పేపర్‌ను తయారు చేయించామన్నారు. పట్టణంలో సృజన్, శ్రీచక్ర, పూర్ణ కోచింగ్ సెంటర్లలో కానిస్టేబుల్ నమూనా పరీక్షను నిర్వహించినట్లు తెలిపారు. ఈ పరీక్షకు 350 మంది విద్యార్థులు హాజరయ్యారని వెల్లడించారు. ఈ పరీక్షల నిర్వహణలో సురేంద్ర, చెన్నయ్య, శివ, రమేష్ పాల్గొన్నారు.


పీఎఫ్ స్లిప్‌లను వెబ్‌సైట్‌లో పొందుపరచాలి

కడప ఎడ్యుకేషన్ : జిల్లా పరిషత్తు, మండల పరిషత్తు యాజమాన్యాల్లో పనిచేస్తున్న టీచర్ల ప్రావిడెంట్ ఫండ్ వార్షిక వివరాల స్లిప్‌లను వెబ్‌సైట్‌లో పొందుపరచాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఈ విషయమై బుధవారం జిల్లా పరిషత్తు డిప్యూటీ సీఈఓ రమణారెడ్డిని తమ కార్యాలయంలో కలిసి వినతిపత్రమిచ్చారు. జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు భాస్కర్‌రెడ్డి, నాగరాజు, రాష్ట్ర కౌన్సిలర్లు ఖాదర్ బాషా, శ్రీనివాసులరెడ్డి, మాజీ అధ్యక్షుడు చెంచిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

యుగ పురుషుడు ఎన్టీఆర్

కడప రూరల్ : నందమూరి తారక రామారావు యుగ పురుషుడు అని తెలుగుదేశం పార్టీ నేతలు అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఆ పార్టీ నేతలు స్థానిక ఎన్టీఆర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ పొలిట్ బ్యూరో సభ్యులు శ్రీనివాసులురెడ్డి, కడప ఇన్‌ఛార్జ్ అమీర్‌బాబు మాట్లాడుతూ ఎన్టీఆర్ జీవితం ఆదర్శనీయమని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు లక్ష్మీరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, హరిప్రసాద్, పీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆటో డ్రైవర్ నిజాయితీ


బాధితురాలికి పర్సును అందజేస్తున్న ఆటోడ్రైవర్ షేక్ బిలాల్ అహ్మద్

కడప అర్బన్ : ఆటో డ్రైవర్ షేక్ బిలాల్ అహ్మద్ నిజాయితీ చాటుకున్నాడు. తనకు దొరికిన పర్సు, అందులోని డబ్బులు రూ.960, రెండు ఏటీఎం కార్డులు, బంగారు తాకట్టుకు సంబంధించిన స్లిప్‌లను బుధవారం రాత్రి టూటౌన్ సీఐ సయ్యద్ హాసం చేతుల మీదుగా బాధితురాలు ఆయేషాకు అందజేశారు. ఆటోడ్రైవర్ నిజాయితీకి సీఐతో పాటు, పోలీసు సిబ్బంది, బాధితురాలు అభినందించారు.

వృత్తి నైపుణ్యం పెంపొందించుకోవాలి

ఏ.ఆర్. పోలీస్ సిబ్బందికి 'మొబలైజేషన్'ను ప్రారంభించిన ఏఆర్ అదనపు ఎస్పీ కృష్ణారావు


ఏఆర్ పోలీసుల మొబలైజేషన్ ప్రారంభోత్సవంలో ఏ.ఆర్. అదనపు ఎస్పీ కృష్ణారావు

కడప అర్బన్ : విధుల్లో వృత్తి నైపుణ్యం పెంపొందించుకుని ప్రజలకు మరింత మెరుగైన సేవలందించాలని ఏ.ఆర్. అదనపు ఎస్పీ ఎస్.ఎస్.ఎస్.వి.కృష్ణారావు ఏ.ఆర్. పోలీస్ సిబ్బందికి సూచించారు. జిల్లా సాయుధ పోలీసు బలగాలకు రెండు వారాల పాటు నిర్వహించే మొబలైజేషన్ కార్యక్రమాన్ని బుధవారం స్థానిక పోలీస్‌పెరేడ్ గ్రౌండ్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏ.ఆర్.అదనపు ఎస్పీ కృష్ణారావు మాట్లాడుతూ పోలీసులు చేసే ప్రతీ పనిలోనూ ఎంతో నేర్పరితనం, సమయస్ఫూర్తి, నైపుణ్యంతో కూడుకుని ఉంటాయన్నారు. ఇతర ఉద్యోగాల కంటే పోలీసు ఉద్యోగం భిన్నంగా ఉంటుందని... ప్రజలు మనపై పెట్టుకున్న ఆశలు ఏమాత్రం సడలకుండా క్రమశిక్షణతో మెలగాల్సి ఉంటుందని వివరించారు. ఉద్యోగంలో చేరే ముందు శిక్షణలో నేర్చుకున్న తర్ఫీదు అంశాలను మరోసారి గుర్తు చేసుకుంటూ మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమాలు ఉపయోగపడతాయన్నారు. బి.డి.టీం, ప్రిజనర్స్, ఎస్కార్ట్, పి.ఎస్.ఓలు, డ్రైవర్లు, తదితర సిబ్బంది బాగా మెరుగుపరుచుకోవాలన్నారు. ఫైరింగ్, డ్రిల్, కవాతు, మాబ్‌కంట్రోల్, ప్రముఖుల బందోబస్తు, తదితర విధులు మరింత సమర్థవంతంగా నిర్వహించేలా తర్ఫీదునిస్తారన్నారు. ఇదే సమయంలో మొబలైజేషన్‌కు వచ్చిన సిబ్బంది సంక్షేమం, ఆరోగ్య సమస్యలపై కూడా దృష్టి సారించామన్నారు. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్.డి.ఎస్పీ రమణయ్య, ఆర్ఐలు, వీరేష్, సోమశేఖర్‌నాయక్, ఆర్ఎస్ఐలు, ఏఆర్ సిబ్బంది పాల్గొన్నారు.

ఒత్తిడి దరి చేరనీయొద్దు


అభ్యర్థులకు ప్రశ్నపత్రాల బుక్‌లెట్‌ను అందిస్తున్న సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్

కడప వైఎస్‌ఆర్ సర్కిల్ : పోటీ పరీక్షలు రాసే అభ్యర్థులు ఒత్తిడిని తట్టుకునే సామర్థ్యం పెంపొందించుకోవాలని సీపీఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని ఎస్వీ డిగ్రీ కళాశాలలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన కానిస్టేబుల్ నమూనా పరీక్షకు సంబంధించిన బుక్‌లెట్‌ను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హత కలిగిన విద్యావంతులైన నిరుద్యోగులందరికి ఉద్యోగవకాశాలు కల్పించడం పాలక ప్రభుత్వాల ప్రాథమిక బాధ్యత అన్నారు. ఎమ్మెల్సీ లక్ష్మణరావు ఆధ్వర్యంలో రాష్ట్ర వ్యాప్తంగా పోలీసు కానిస్టేబుల్ నమూనా పరీక్షను నిర్వహించామన్నారు. ఇలాంటి నమూనా టెస్ట్‌లను నిర్వహించడం వల్లన ఒత్తిడిని పోగొట్టుకోవడమే కాకుండా పరీక్షల పట్ల అవగాహన కలుగుతుందన్నారు. డీవైఎఫ్ఐ నాయకులు వీరణాల శివకుమార్, షాకీర్, చిన్ని, ఓబులేసు, ఎస్ఎఫ్ఐ నాయకులు రాజేంద్ర ప్రసాద్, ఎంఆర్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు సంతృప్తికర సేవలందించాలి


మార్నింగ్ విజిట్‌లో కార్మికుల మస్టర్‌ను తనిఖీ చేస్తున్న కమిషనర్ ప్రవీణ్‌చంద్

కడప కార్పొరేషన్ : ప్రజలకు సంతృప్తికరంగా సేవలందించాలని మున్సిపల్ కమిషనర్ ఎస్ఎస్ ప్రవీణ్‌చంద్ సూచించారు. బుధవారం ఆయన 41, 42 డివిజన్ల వార్డు సచివాలయాలను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఉద్యోగులు యూనిఫారం తప్పనిసరిగా ధరించాలని, వివిధ సేవల కోసం సచివాలయాలకు వచ్చేవారితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాచలన్నారు. పేదలందరికీ ఇళ్లు, గృహ నిర్మాణ పనుల పురోగతికి కృషి చేయాలని ఆదేశించారు. అంతకుముందు మార్నింగ్ విజిట్‌లో భాగంగా ఆయన 1,5,6 డివిజన్లలో పర్యటించి పారిశుధ్య కార్యక్రమాలను తనిఖీ చేశారు. వందశాతం డోర్ టు డోర్ చెత్త సేకరణ చేయాలన్నారు. క్లాప్ ఆటోలు ప్రతిరోజూ మూడు సార్లు చెత్త స్వీకరించాలన్నారు. నగరపాలక అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు పంపిణీ


సంక్రాంతి ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేస్తున్న సీపీఐ నాయకులు

కడప కార్పొరేషన్ : కడప నగరంలోని 48వ డివిజన్ రామరాజుపల్లెలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన ఆటల పోటీల్లో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కేసీ బాదుల్లా పాల్గొన్నారు. డీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు కె. మునెయ్య, మద్దిలేటి, ఇన్సాఫ్ నాయకులు మైనుద్దీన్, చిన్నయ్య, నాగార్జున, పైడీకాల్వ బాబు, వసంతయ్య, రాఘవ, సురేష్, హేమంత్ కుమార్ పాల్గొన్నారు.

'నాత్' పోటీలకు విశేష స్పందన


అతిథులను సత్కరిస్తున్న నిర్వాహకులు

కడప కల్చరల్ : కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో బుధవారం జమాయిత్ ఉల్ షాలెహాత్‌లో విద్యార్థుల కోసం నిర్వహించిన హిందూస్థాన్ నాత్ రసూల్ పోటీలకు విశేష స్పందన లభించింది. మౌలాన అక్బర్ అలీ రషాది అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి మౌలాన జవర్ నద్వి నిజామత్ కన్వీనర్‌గా వ్యవహరించారు. జామియా ఉపాధ్యాయులు డాక్టర్ ఇమామ్ ఖాసిం సఖి, సత్తార్ ఫైజీ న్యాయ నిర్ణేతలుగా వ్యవహరించారు. పాతికేళ్లుగా ముస్లిం ఆధ్యాత్మిక కార్యక్రమాలకు సేవలు అందిస్తున్న కడప ఇస్లామిక్ వెల్ఫేర్ సొసైటీని అతిథులు అభినందించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు జరిగిన ఈ పోటీలలో జూనియర్ విభాగంలో 30 మంది, సీనియర్ విభాగంలో 30 మంది విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అతిథులు నాత్ గీతాల అర్థం, విశిష్టతలను గురించి వివరించారు. విజేతలకు నగదు బహుమతితోపాటు సత్తార్ ఫైజి రచించిన షా ఉమ్ పుస్తకాన్ని కూడా అందజేశారు.

రహదారి భద్రతావారోత్సవాలపై అవగాహన


కౌన్సెలింగ్ నిర్వహిస్తున్న ట్రాఫిక్ ఎస్ఐ వెంకటయ్య

కడప అర్బన్ : కడప ఒన్‌టౌన్ పరిధిలో 34వ జాతీయ రహదారి భద్రతావారోత్సవాల సందర్భంగా అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బుధవారం సాయంత్రం నెహ్రూ పార్క్ సమీపంలో కడప వన్‌టౌన్ ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి, తమ సిబ్బందితో కలిసి వాహనదారులకు కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మధుసూదన్‌రెడ్డి మాట్లాడుతూ అందరూ తమ వంతు బాధ్యతగా రోడ్డు ప్రమాదాల నియంత్రణకు కృషి చేయాలని తెలియజేశారు. అలాగే కడప ట్రాఫిక్ పరిధిలో ఆటోడ్రైవర్లకు ఎస్ఐ వెంకటతయ్య, తమ సిబ్బందితో కలిసి కౌన్సెలింగ్ నిర్వహించారు.

ఉర్దూ ఉపాధ్యాయులకు పదోన్నతులు కల్పించాలి


రూట క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న ఆర్‌జేడీ బండ్లపల్లె ప్రతాప్ రెడ్డి

కడప ఎడ్యుకేషన్ : ఉర్దూ ఉపాధ్యాయులకు పదోన్నతులను కల్పించాలని రూట నాయకులు కోరారు. ఈ విషయమై బుధవారం కడపలోని ఆర్‌జేడీ కార్యాలయంలో ఆర్‌జేడీ బండ్లపల్లె ప్రతాప్‌రెడ్డిని కలిసి వినతి పత్రమిచ్చారు. అనంతరం రూటకు సంబంధించి క్యాలెండర్స్‌ను ఆవిష్కరింపజేశారు. రాష్ట్ర ఉర్దూ టీచర్స్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు సయ్యద్ హిదయతుల్లా, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సయ్యద్ ఇక్బాల్, రూట రాష్ట్ర నాయకులు షాహిదుల్లా, సత్తార్ ఫైజీ, అయ్యూబ్, హకీమ్, సిరాజ్, బైజూస్ నోడల్ ఆఫీసర్ ముజిబుర్ రెహ్మాన్ పాల్గొన్నారు.

లాడ్జీల ఆకస్మిక తనిఖీ

కడప అర్బన్ : కడప నగరంలోని వివిధ పోలీస్‌స్టేషన్ల పరిధిలో పోలీసు అధికారులు బుధవారం తమ సిబ్బందితో కలిసి లాడ్జీలను, హోటళ్లను ఆకస్మికంగా తనిఖీలు చేశారు. కడప వన్‌టౌన్ పరిధిలో లాడ్జీలను సీఐ ఎన్.వి. నాగరాజు ఆధ్వర్యంలో ఎస్ఐలు పెద్ద ఓబన్న, మధుసూదన్‌రెడ్డి సిబ్బందితో కలిసి తనిఖీలు చేశారు. ఎవరైనా అనుమానితులకు, అపరిచితులకు గదులను అద్దెకు ఇచ్చేటపుడు తప్పనిసరిగా పూర్తి వివరాలను నమోదు చేసుకోవాలని సూచించారు. కడప రిమ్స్ పీఎస్ పరిధిలో సీఐ రామచంద్ర, ఎస్ఐ నారాయణ తమ సిబ్బందితో కలిసి తనిఖీలు చేపట్టారు.